క్లుప్తంగా...

స్వామి వారికి వెండి అభిషేక పాత్రలు విరాళం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో మూలవిరాట్‌కు భక్తులు కిలో వెండితో తయారు చేసిన అభిషేక పాత్రలను విరాళంగా అందజేశారు. ఈఓ రవీందర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారికి అభిషేకం, ఉత్సవాల్లో ఉపయోగించేందుకు అభిషేక పాత్రలను గౌతంనగర్‌కు చెందిన అడ్వకేట్ శ్రీనివాస్, కృపాకాంప్లెక్స్‌కు చెందిన ఫణికుమార్ అందజేశారన్నారు.

5న విశ్వబ్రాహ్మణ మహాసభ



రామంతాపూర్ : ఉప్పల్ భగాయత్‌లో నవంబర్ 5న తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మహాజన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు సభ ఆహ్వాన కమిటీ చైర్మన్ డాక్టర్ లాలుకోట వెంకటాచారి, అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్ ఆచార్య తెలిపారు. ఆదివారం రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న ఈ సభను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి విష్ణుచారి, సొల్లేటి కృష్ణమాచారి, కొండు ఆంజనేయచారి, వేణుగోపాలచారి, స్థానిక సంఘం నేతలు నరసింహచారి, భిక్షపతి చారి, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



గౌతంనగర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ఆదివారం మిర్జాల్‌గూడలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం

మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11,12,13,22 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల వివరిస్తూ గడపగడపకు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ప్రజాధనాన్ని బడాబాబులకు, బడా కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పవన్ గౌడ్, మోహన్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, కేశవనాథం గౌడ్, ఎండి మజార్, యాసారం నగేష్, రమేష్, రంజిత్ రెడ్డి, శ్రీలత బద్రునాయక్, టి.రంగన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చీరలు, టీవీలు స్వాధీనం

ఉప్పల్: వాహన తనిఖీలు చేపట్టిన ఉప్పల్ పోలీసులు ఎలాంటి బిల్లులు లేని చీరలు, టీవీలను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ బి. శ్రవణ్‌కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉప్పల చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పెంచలయ్య అనే వ్యక్తి ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న రూ. ఐదు లక్షల విలువైన 192 చీరలను స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో ఎల్‌ఈడీ టీవీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సేల్స్‌బాయ్ అదృశ్యం



చేతన్ (ఫైల్)

మల్కాజిగిరి: ఓ సేల్స్ బాయ్ అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ సతీష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. దమ్మాయిగూడకు చెందిన చేతన్(19) మల్కాజిగిరి శివపురి కాలనీలోని సిద్దార్థ షాపింగ్ మాల్‌లో సేల్స్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 22న చేతన్ పనికి రాలేదని మాల్ యజమాని భూపేష్ అతడి మేనమామ ప్రజాపతికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. అతడి కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

సాక్షి,మేడ్చల్ జిల్లా: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ఐదు నియోజకవర్గాలకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీం, పోలీసులు, ఎక్సైజ్, ఇన్‌కం ట్యాక్స్, జీఎస్టీ, నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. నగదు, బంగారం, ఇతరతర వస్తువులు స్వాధీనం చేసుకున్నప్పుడు సరైన పత్రాలతో రికార్డులో నమోదు చేయాలన్నారు. అక్రమ మద్యం, నగదుపై గట్టి నిఘా ఉంచాలని, పట్టుకున్న నగదు జమకు సత్వరమే అకౌంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ పై ఉన్నత స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదని తెలిపారు. ఫిర్యాదులపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే.. వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో నోడల్ అధికారి రమణమూర్తి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి (డీసీవో) శ్రీనివాసమూర్తి, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, ఇండస్ట్రీస్ జి ఎం, రవీందర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోండి

సాక్షి,మేడ్చల్ జిల్లా: ప్రజలకు ఓటు వజ్రాయుధమని ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని, ఈనెల 31 వరకు 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదుకు అర్హులేనని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31లోగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. అభ్యర్థుల నామినేషన్లు ప్రారంభమైతే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండదన్నారు. ఉచిత డయల్ నంబర్ 1950కు ఫోన్ చేసినా సమాచారం అందజేస్తారని, ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, పేరులో ఏమైనా తప్పులు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలని సూచించారు.

డీఆర్సీ కేంద్రం పరిశీలన

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్‌రూమ్, పోలింగ్ కేంద్రాలను ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయావాలని, ఈ విషయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించరాదని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. అల్వాల్‌లోని లయోలా కళాశాలలోని పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు, కాల్‌సెంటర్, సువిధ యాప్‌లను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్వో, ఏఆర్వోలతో ఫారం - 6,7,8 ,, పోస్టల్ బ్యాలెట్ 12(డీ)కి డిస్పోజల్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 6.69 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, 582 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దుండిగల్, కొంపల్లి, నిజాంపేట, బాచుపల్లి, గాజుల రామారం, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో తొమ్మిది మంది ఏఆర్వోలు విధులు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులతోపాటు పార్కింగ్, ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్‌క్యాస్టింగ్ కోసం విద్యుత్తు సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు.

ఘనంగా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వార్షికోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: హబ్సిగూడ సీనియర్ సిటీజన్ అసోసియేషన్, డే కేర్ సెంటర్ 9వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ సీనియర్ సిటీజన్ అసోసియేషన్ సావనీర్-2023 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ అనుభవాలు నేటి యువత మార్గదర్శకమన్నారు. నేటి యువత పెద్దలను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ఎల్డర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ ఫౌండేషన్ చైర్మన్ మందాడి కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీ సీఎస్.రఘుప్రసాద్, అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఠాకూర్ ఇందర్‌సింగ్, భూమారెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


దొంగలొస్తున్నారు జాగ్రత్త

మల్కాజిగిరి: ఓట్ల కోసం దొంగ మాటలు చెప్పే నాయకులు వస్తారని వారి మాటలను నమ్మవద్దని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం తిరుమల గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరిలో గతంలో ఉన్న ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. దళితబంధు దరఖాస్తులు అందజేస్తే వాటిని బుట్టదాఖలా చేశారని, అర్హులైన పేదలకు ఇళ్లు ఇప్పించలేకపోయారన్నారు. ఎంపీ ఎన్నికల్లో తన పై గెలిచిన అభ్యర్థి పత్తాలేకుండా పోయాడని అలాంటి వ్యక్తి పీసీసీ అధ్యక్షుడిగా ఉండి ప్రజలకు మేలు చేస్తామంటే ప్రజలు నమ్మవద్దన్నారు. కేసీఆర్ మల్కాజిగి నియోజకవర్గంలో 2200 మందికి దళితబంధు, 10000 డబుల్‌బెడ్ రూము ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు.ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చి ఒట్లు పెట్టిస్తాడని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యకర్తలు నాయకులు ప్రచారానికి వెళితే పార్టీ కండువా కప్పుకోవాలని లేకపోతే వారికి కూడా కాంగ్రెస్ కండువా కప్పి తన పార్టీ వారేనని చెబుతాడన్నారు. సమావేశంలో కార్పొరేటర్ మురుగేష్, నాయకులు జితేందర్‌రెడ్డి, వెంకన్న, జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, మురళీధర్,ఖలీల్,మురళీధర్,రాముయాదవ్, ఉపేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే మైనంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు కపిల్, శ్రీనివాస్‌యాదవ్, ఎస్సార్ ప్రసాద్

అల్వాల్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు కపిల్, మేకల శ్రీనివాస్ యాదవ్, ఎస్సార్ ప్రసాద్ అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్‌లోని మధురానగర్ కాలనీలో వారు విలేకరులతో మాట్లాడుతూ అల్వాల్‌కు చెందిన సాయి ఇటీవల ఎమ్మెల్యేపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అర్థంలేని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి, టిక్కం, అర్వరాజు, ప్రభావతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

1న మల్కాజిగిరికి మంత్రి హరీష్‌రావు రాక

అల్వాల్: మంత్రి హరీష్‌రావు నవంబర్ 1న మల్కాజిగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం అల్వాల్‌లోని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్‌రావు బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గ పార్టీ కార్యకర్తలతో సమావేశం కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, మేకల సునీత యాదవ్, జితేందర్‌రెడ్డి, అనిల్ కిషోర్‌గౌడ్, గోలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు విశేష స్పందన



బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో 20వ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా చందు



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బల్లెపు చంద్రశేఖర్(చందు)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పీర్జాదిగూడ నగర పరిధిలోని బండిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన పీర్జాదిగూడ నగర మున్నూరు కాపుసంఘం సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా బల్లెపు చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా లక్కాకుల సంజీవలను రాష్ట్ర మున్నూరు కాపు నాయకుడు గుజ్జ రమేష్ సమక్షంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పర్వతాపూర్ ప్రాంతాల్లోని మున్నూరుకాపు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ కొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

ఉప్పల్: గ్యాస్ సిలిండర్ల లారీ ఢీకొని ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తా వద్ద శాంతినగర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు సాయి ధనిష్, రంగు శేఖర్ బైక్‌పై హబ్సిగూడ నుంచి ఉప్పల్ వైపు వస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన గ్యాస్ సిలిండర్ల లారీ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరు గ్యారంటీలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి



గౌతంనగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

గౌతంనగర్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం ఆయన గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జేఎల్‌ఎన్‌ఎస్‌నగర్‌లోని లక్ష్మీ నర్సింహ్మ స్వామి ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాంజనేయనగర్, హిల్‌టాప్ కాలనీ తదితర ప్రాంతాలలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారంటీ పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ప్రవీణ్‌కుమార్, కొలుముల లక్ష్మణ్‌రావు, ఫరీద్, మిర్యాల రాంచందర్, కన్నెమల్ల నాగరాజు, సుమలతయాదవ్, కొమురయ్య, సంతోష్ రాందాస్, సిరిరిగి రాజు, పుష్పలత, కనకలక్ష్మి, సురేష్ సింగ్, శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో కార్యకర్తలకు ప్రాధాన్యం



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నేతలు

రామంతాపూర్ : బీఆర్‌ఎస్ పార్టీలో కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ కాలనీకి చెందిన బీజేపీ నేతలు పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్‌ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, సర్వబాబు యాదవ్, సీమ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలకు భవిష్యత్తు లేదు



మాజీ కౌన్సిలర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలు గాలిబుడగల్లాంటివని తెలంగాణలో వాటికి భవిష్యత్తు లేదని గతం గురించి మాట్లాడటం తప్ప భవిష్యత్ గురించి మట్లాడే శక్తి వారికి లేదని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారం ప్రాంతానికి చెందిన టీడీపీ, మాజీ కౌన్సిలర్ సువర్ణ క్రిష్టయ్యగౌడ్ బండారి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. న్యూ రాఘవేంద్రనగర్‌కు చెందిన బీజేపీ. కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో హరీష్‌గౌడ్, గణేష్ నాయక్, వెంకటేష్, చందు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్, తాడూరి శ్రీనివాస్,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



ఇంటింటికి ప్రచారంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి: మేడ్చల్ నియోజక వర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ 1వ డివిజన్‌లో ఆదివారం మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి విజయం కోసం మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 1వ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ముమ్మర ప్రచారం

మల్లాపూర్: బీఆర్‌ఎస్ నేతల ప్రచారం ఊపందుకుంటోంది. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భవానీనగర్, కెఎల్‌రెడ్డినగర్,హెచ్‌సీఎల్ కాలనీలో బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వాసుగౌడ్, నెమలి రవికుమార్, తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, రాపోలు సతీష్, వంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,బొంత యాదగిరి, వెంకటేశ్వర్లు, చిన్నదుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



మటన్ కొడుతున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌కే ఓటు

బ్రహ్మపురి కాలనీవాసుల తీర్మానం



బండారి లక్ష్మారెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న బ్రహ్మపురి కాలనీవాసులు

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికే ఓటు వేయాలని మల్లాపూర్ బ్రహ్మపురి కాలనీవాసులు ఏక గ్రీవంగా తీర్మానం చేశారు.ఆదివారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమక్షంలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి, వారి సమక్షంలోనే ప్రమాణం చేసి భారీ మెజార్టీతో గెలపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి పూర్తి సహాయసహకారాలు అంది స్తానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు విశ్వరూప చారి, యాకుబ్, నర్సింహా,శోభ, మల్లేష్, భూపాల్‌రెడ్డి, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

ఉప్పల్: చిలుకానగర్ ప్రాంతానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నేతలు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ అని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణలో కుటుంబ పాలనను పారదోలాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జెరిపోతుల చంద్రయ్య, గంగారం యాదగిరి,టి. కృష్ణ, సత్యనారాయణ, ఆంజనేయులు, రాములు, కానుగంటి యాదగిరి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, ఆగం రెడ్డి, బాలరాజు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి గంగపుత్ర సంఘం మద్దతు

కాంగ్రెస్ నాయకులు తవిడ బోయిన గిరిబాబు ఆధ్వర్యంలో ఉప్పల్ రామంతాపూర్ గంగపుత్ర సంఘం ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కలిసికట్టుగా ఉండి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని ప్రకటించారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నేతలు

బీఆర్‌ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి



వాకర్స్‌తో కలిసి ప్రచారం చేస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి: రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైదని అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ కు పట్టం కట్టాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మేడిపల్లి శాంతివనం పార్కులో వాకర్స్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కేసీఆర్ సర్కారు,మేడ్చల్‌లో మల్లారెడ్డి అరాచకాలకు చెక్ పెట్టి ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేద్దాం

బోడుప్పల్: మల్లారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో ఆదివారం పలు డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముచ్చటగా మూడో సారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్, మోదుగు లావణ్య, బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు జడిగె రమేష్‌యాదవ్, మోదుగు శేఖర్‌రెడ్డి, ఉప్పరి విజయ్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి